


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
సోమవారం
08 జూలై 2024
పేజీలు: 02


# 23న కేంద్ర బడ్జెట్

## ఈనెల 22 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంట్



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశాల రెండో రోజు, జూలై 23న 2024-25 ఏడాదికి గాను కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు పార్లమెంట్ ఉభయసభల షెడ్యూల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏటా ఫిబ్రవరిలో బడ్జెట్‌ను ప్రకటిస్తుంది. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 1న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు పూర్తి కావడంతో ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీంతో వరుసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను మంత్రి నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తర్వాత కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా ఇప్పటికే రికార్డులకెక్కిన నిర్మలా ఇప్పటిదాకా ఆరు బడ్జెట్లు సమర్పించారు. ఇప్పటివరకు మొరార్జీ దేశాయ్ వరుసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు. కేంద్రంలో ఎన్‌డీఏ సర్కార్ మూడోసారి కొలువుదీరింది. ఈ నేపథ్యంలో మరికొన్ని రోజుల్లో 2024 పూర్తి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. అయితే బడ్జెట్‌లో ప్రకటించే అంశాలపై వేతన జీవులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కొత్త ఆదాయపు పన్ను విధానంలో ప్రాథమిక మినహాయింపు పరిమితిని పెంచాలని, కేంద్ర బడ్జెట్ 2024లో స్టాండర్డ్ డిడక్షన్ థ్రెషోల్డ్‌ను కూడా పెంచాలని ప్రీ-బడ్జెట్ 2024 సిఫార్సుల్లో నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కొత్త ఆదాయపు పన్ను విధానంలో ప్రాథమిక మినహాయింపు పరిమితి రూ. 3 లక్షలు, పాత, కొత్త ఆదాయపు పన్ను విధానంలో రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షన్ అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో 2024 బడ్జెట్ విషయంలో నిపుణులు కొన్ని కీలక సూచనలు చేస్తున్నారు. అవేంటో? ఓసారి తెలుసుకుందాం.

- ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచాలని నిపుణులు కోరుతున్నారు. కొత్త పన్ను విధానం, పన్ను చెల్లింపుదారుల చేతుల్లో మరింత పునర్వినియోగపరచదగిన ఆదాయాన్ని అందించడానికి పన్ను రేట్లలో తగ్గింపును అందించాలని స్పష్టం చేస్తున్నారు.
- క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ స్ట్రక్చర్‌లో సమగ్ర పరిశీలన అవసరమని భావిస్తున్నారు. పన్ను రేట్లలో మార్పు, గణన పద్ధతి వంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
- స్వయం ఆక్రమిత ఇంటి ఆస్తి కోసం హౌసింగ్ లోన్‌పై వడ్డీకి తగ్గింపు కోసం ప్రస్తుత పరిమితిని రూ. 2 లక్షల నుంచి కనీసం రూ. 3 లక్షలకు పెంచాలని సూచిస్తున్నారు.
- స్టాండర్డ్ డిడక్షన్ థ్రెషోల్డ్‌ను రూ. 50,000 నుంచి రూ. 1,00,000కు పెంచాలని కోరుతున్నారు.
- అదే సంవత్సరంలో ఇతర హెడ్‌లకు వ్యతిరేకంగా ఇంటి ఆస్తి నష్టానికి సంబంధించి రూ. 2 లక్షల పరిమితిని తీసివేయాలని కోరుతున్నారు.
- బహుమతుల కోసం పన్ను రహిత థ్రెషోల్డ్‌ను రూ. 50,000 నుంచి రూ. 100,000కి పెంచాలని స్పష్టం చేస్తున్నారు.




## జనం గుండెల్లో చెరగని రాజముద్ర వైఎస్సార్..!!

వైఎస్సార్. ఈ పేరే ఒక వైబ్రేషన్. తెలుగు ప్రజలు మరిచిపోలేని పేరు. జనం గుండెల్లో ఆయనది చెరగని స్థానం. రాజన్న పేరులోనే కాదు.. మ్యానరిజంలోనూ రాజసం. అన్నివేళలా ఆకట్టుకునే చిరుదరహాసం.. మడమతిప్పని గుణం.. ఎవరికైనా ఎదురెళ్లే మొండి ధైర్యం. సాయం కోరి వచ్చిన వారికి అండగా నిలిచే తత్వం. జనంలోంచి వచ్చిన మాస్ లీడర్. శత్రువును సైతం ఆప్యాయంగా పలకరించే అరుదైన నేత. ప్రజలకు దూరమై 15 ఏళ్లు అవుతున్నా.. కళ్లముందు కదలాడే రూపం వెనుకున్న జ్ఞాపకాలు. నేడు వైఎస్సార్ జయంతి.

### ఓటమెరుగని నేత

వైఎస్సార్. సేవకుడిగా నిలిచిన అరుదైన పాలకుడు. తెలుగు రాజకీయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే పేరు. వరుసగా కాంగ్రెస్ ను ఉమ్మడి ఏపీలో అధికారంలోకి తెచ్చిన నాయకుడు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం దక్కేలా చేసారు. 1949, జులై 8.. వైఎస్ఆర్ పుట్టిన రోజు. నాటి కడప జిల్లా పులివెందులలో జయమ్మ, రాజారెడ్డి దంపతులకు కుమారుడు వైఎస్. విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై వైఎస్సార్ ఆసక్తి పెంచుకున్నారు. డిసిన్ పూర్తి చేసి వైద్య వృత్తిని స్వీకరించారు. రూపాయికే వైద్య సేవలందించి రూపాయి డాక్టర్ గా పేరుపొందారు. అనంతరం రాజకీయరంగ ప్రవేశం చేసి ఓటమెరగని నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సాధించారు. యువజన నేతగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు.


### అరుదైన నాయకత్వం

కాంగ్రెస్ లో నాడు ఉన్న పరిస్థితుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చేలా రాజకీయం చేసారు. ఎన్టీఆర్ హవా కొనసాగుతున్న తరుణంలో కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న వైఎస్సార్ ఎంపీగా, ఎమ్మెల్యేగా ఓటమి లేని ప్రస్థానం కొనసాగించారు. మొదటి సారి 1989లో పార్లమెంటుకు పోటీ చేసిన వైఎస్సార్ ప్రత్యర్థిపై 1,66,752 మెజారిటీతో గెలుపొందారు. తర్వాత 1991 సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా 4,18,925 రికార్డు స్థాయి మెజారిటీ సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఓటమి ఎరుగని నాయకుడిగా కడప రాజకీయాల్లో చెరగని ముద్రవేశారు. వైఎస్సార్‌ను అభిమానులు పులివెందుల పులి గా ముద్దుగా పిలుచుకొనే వైఎస్సార్ పులివెందుల నుంచే 2004, 2009లో గెలిచి సీఎం అయ్యారు. ఆయన జనం నుంచి దూరమై పుష్కరకాలం దాటినా.. ఆ చిరునవ్వు చేసిన సంతకం మాత్రం ఇంకా జనం జ్ఞాపకాల్లో చెక్కుచెదరలేదు. ఆయనపై ఉన్న అభిమానం ఇసుమంతైనా తగ్గలేదు. ఎప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయే అరుదైన నాయకత్వం వైఎస్సార్ సొంతం. వైఎస్సార్ జన్మదినం వేళ అందరూ గుర్తు చేసుకుంటున్నారు. నివాళి అర్పిస్తున్నారు.

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా 'దేవర పార్ట్ 1'. ప్రస్తుతం ఈ సినిమాలోని బ్యాలెన్స్ సీక్వెన్స్ ల షూటింగ్ శరవేగంగా సాగుతోంది. వచ్చే వారం ఎన్టీఆర్, జాన్వీ కపూర్ కాంబినేషన్‌లో ఓ రొమాంటిక్ సాంగ్ చిత్రీకరణకు మూవీ యూనిట్ ప్లాన్ చేసిందట. ఇందుకోసం హైదరాబాద్ శివార్లలో సెట్‌ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. అన్నట్టు ఈ సాంగ్ షూట్ కూడా పూర్తి చేస్తే.. ఇక దేవర పార్ట్ 1 టాకీ పార్ట్ మొత్తం పూర్తి అవుతుందని తెలుస్తోంది. కాగా ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు.

## దేవరలో జాన్వీ కపూర్‌తో రొమాంటిక్ సాంగ్?

మొత్తానికి దేవర సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో షైన్ టామ్ చాకో, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ దేవర సినిమా కాకుండా ప్రస్తుతం హృతిక్ రోషన్ తో కలిసి మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్ 'వార్ 2'లో కూడా నటిస్తున్నాడు.



### వైఎస్ఆర్‌కు ఘన నివాళి..

## జగన్, షర్మిలతో తల్లి విజయమ్మ..

వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలో తన తండ్రికి నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసిన తరువాత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ కంటే ముందే వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరకున్న తల్లి విజయమ్మను.. వైఎస్ జగన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ దివంగతనేత వైఎస్ఆర్ స్మారకంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైఎస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకుని వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ ఇడుపులపాయలో తన తండ్రికి నివాళులు అర్పించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసిన తరువాత తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ కంటే ముందే వైఎస్ఆర్ ఘాట్ వద్దకు చేరకున్న తల్లి విజయమ్మను.. వైఎస్



జగన్ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ దివంగతనేత వైఎస్ఆర్ స్మారకంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాతోపాటు కడప జిల్లా నేతలు పాల్గొన్నారు.



## త్వరలో కేటీఆర్ పాదయాత్ర?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు పార్టీ చీఫ్ కేసీఆర్ కసరత్తు చేస్తున్నారని తెలుస్తోంది. ఫామ్ హౌస్‌లో పార్టీకి చెందిన పలువురు కీలక నేతలతో ఆయన ఈ అంశంపై చర్చించినట్లు సమాచారం. కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, దాన్ని తమపై అభిమానంగా మార్చుకోవాలని కేసీఆర్ పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



## గ్రూప్-1 ప్రిలిమ్స్ పాసైన తండ్రి, కొడుకు

నిన్న వెలువడిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షల్లో తండ్రి, కొడుకు అర్హత సాధించారు. ఖమ్మం జిల్లాకు చెందిన రవికిరణ్(53) జాస్తిపల్లి హైస్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఆయన కుమారుడు మైకేల్(25) దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేశారు. రిజర్వేషన్, ఇన్ సర్వీసు కోటాలో వయో పరిమితి ఎక్కువగా ఉండటంతో తండ్రి, అతని సూచనలతో తనయుడు పరీక్ష రాశారు. ఇద్దరూ మెయిన్స్‌కు అర్హత సాధించారు.



## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు.. 4%తగ్గిన టైటాన్ షేర్!

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. సెన్సెక్స్ 191 పాయింట్లు క్షీణించి 79,800 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 32 పాయింట్ల నష్టంతో 24,291 వద్ద కొనసాగుతోంది. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలివర్, హీరో మోటార్ కార్ప్ షేర్లు నిఫ్టీ టాప్ గెయినర్లుగా ఉన్నాయి. టైటాన్, శ్రీరామ్ ఫైనాన్స్, దివీస్ ల్యాబ్, ఏషియన్ పేయింట్ షేర్లు నష్టాలను నమోదు చేశాయి. టైటాన్ షేర్ విలువ ఏకంగా 4% క్షీణించింది.



## భార్యాభర్తలకూ బదిలీ తప్పదు!

ఒకేచోట నాలుగేళ్ల నుంచి పని చేస్తున్నవారిలో భార్యాభర్తలున్నా బదిలీ తప్పదని ఆర్థికశాఖ స్పష్టతనిచ్చింది. వారికి దగ్గరి ప్రాంతాల్లో పోస్టింగులు ఉంటాయని పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు 2018లో అమలైన విధానమే వర్తిస్తుందని తెలిపింది. 'స్పౌజ్' నిబంధన కింద దంపతుల్లో ఒకరు నగరంలో మరొకరు గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తుంటే.. నగరంలో పని చేసే వారినే గ్రామీణ ప్రాంతాలకు మార్చవచ్చని నిబంధనల్లో ఉంది.




## వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాల పేరు మార్పు

కూటమి ప్రభుత్వం పలు శాఖల్లో మార్పులు చేస్తోంది. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను 'రైతు సేవా కేంద్రాలు'గా మారుస్తూ వ్యవసాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్బీకే లోగోతో పాటు మాజీ సీఎం జగన్ చిత్రంతో ఉన్న బోర్డులు తక్షణం తొలగించాలని పేర్కొంది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# గుండెల్ని నలిపేలా నభా అందాలు..

నభా నటేష్ డార్లింగ్ అంటూ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ క్రమంలోనే నెట్టింట్లో డార్లింగ్ సినిమాను తన స్టైల్లో ప్రమోట్ చేస్తోంది. హైద్రాబాద్‌లోని ప్రముఖ స్థలాలకు వెళ్లి పోజులు పెడుతోంది. నెట్టింట్లో అందాలను ప్రదర్శిస్తోంది. పొట్టి బట్టల్లో మెరుస్తోంది. తాజాగా నభా నటేష్ వదిలిన ఫోటోలు చూసి కుర్రాళ్లంతా ఉడికిపోయేలా ఉన్నారు. సోషల్ మీడియా ఈ ఇస్మార్ట్ పోరీ అందాలకు అందరూ ఫిదా అవుతున్నారు.అయితే తాను సినిమాలకు కొన్నాళ్లపాటు దూరకావడానికి కారణం యాక్సిడెంట్ అంటోంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడు యాక్సిడెంట్ జరిగిందని.. భుజానికి తీవ్ర గాయం కావడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చానని తెలిపింది. ప్రస్తుతం ప్రియదర్శి జోడిగా డార్లింగ్ అనే సినిమాతో అడియన్స్ ముందుకు రాబోతుంది.ఈ సినిమా ప్రమోషన్లలో నభా నటేష్ మాట్లాడుతూ.. కెరీర్ మంచి పీక్స్ లో ఉన్నప్పుడే యాక్సిడెంట్ జరిగిందని.. ఓ రకమైన మైండ్ సెట్ లోకి వెళ్లిపోయానని.. కానీ ఆపరేషన్ అయిన పదిరోజులకే షూటింగ్ లో పాల్గొన్నానని తెలిపింది.






## ముంబైని ముంచెత్తిన వాన.. నీటమునిగిన రోడ్లు..
# విద్యాసంస్థలకు సెలవు

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో వర్షం దంచికొట్టింది. సోమవారం తెల్లవారుజామున మొదలైన వాన ఉదయం 7 గంటలవ వరకు ఏకధాటిగా కురుస్తూనే ఉంది. దీంతో వర్షపు నీరు ముంబై మహానగరాన్ని ముంచెత్తింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ నీళ్లు నిలిచిపోవడంతో వాహనాలు నిలిచిపోయాయి. పలుప్రాంతాల్లో కార్లు, మోటారు సైకిళ్లు నీళ్లలో మునిగిపోయాయి. ఏడు గంటల్లో 300 మిల్లీమీటర్ల వర్షంపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. అంధేరి, కుర్లా, భందూప్, కింగ్స్ సర్కిల్, దాదర్‌తోపాటు పలు ప్రాంతాలు నీటమునిగాయని చెప్పారు. భారీ వర్షానికి డ్రైయినేజీలు పొంగిపొర్లుతున్నాయని, దీంతో చాలా ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయని వెల్లడించారు. దీంతోపాటు పట్టాలపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో సబర్బన్ రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడింది.పలు రైళ్లను అధికారులు రద్దుచేశారు. పలు రైళ్లను సెంట్రల్ రైల్వే తాత్కాలికంగా రద్దు చేసింది. అదేవిధంగా ఆర్టీసీ బస్సులను కూడా నిలిపివేశారు. ఇక భారీ వర్షాల కారణంగా ముంబైలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలకు మున్సిపల్ కార్పొరేషన్ సెలవు ప్రకటించింది. కాగా, రాష్ట్రంలో భారీ వర్షాల కురుస్తుండటంతో థానే, వాసయ్ (పాల్ఘర్), రాయ్‌గఢ్ (మహద్), చిప్లున్ (రత్నగిరి), కొల్హాపూర్, సాంగ్లి, సతారా ఘట్కోపర్, కుర్లా, సింధుదుర్గ్ ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఎన్డీఆర్ఎఫ్ ప్రకటించింది.

## కల్కి ర్యాంపేజ్..
# 11 రోజుల వసూళ్లు ఇవే!

ఇండియన్ బాక్సాఫీస్ ను షేక్ చేస్తోన్న ప్రెస్టీజియస్ మూవీ 'కల్కి 2898 AD' కళ్లు చెదిరే వసూళ్లను రాబడుతూ తన దూకుడును ఏమాత్రం తగ్గించడం లేదు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ఈ సెన్సేషనల్ మూవీని దర్శకుడు నాగ్ అశ్విన్ విజువల్ వండర్ గా తీర్చిదిద్దాడు. ఇక ఈ సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థ్రిల్ చేయడంతో ఈ మూవీ సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తూ వెళ్తోంది. 'కల్కి' చిత్రం రిలీజ్ అయ్యి 11 రోజులు పూర్తయింది. కాగా, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ.950 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి, వెయ్యి కోట్ల మార్క్ పై కన్నేసింది. ఇంత తక్కువ టైమ్ లో వెయ్యి కోట్ల మార్క్ ను రీచ్ కావడంతో కల్కి మూవీకి ప్రేక్షకులు సలాం కొడుతున్నారు. ఇక ఈ సినిమా రాబోయే రోజుల్లో ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందా అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపిక పదుకొనె, దిశా పటాని తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. ఈ సినిమాను సి.అశ్వినీ దత్ అత్యంత భారీ బడ్జెట్ తో ప్రొడ్యూస్ చేశారు.









## కూతురి పేరును
# ప్రకటించిన మంచు మనోజ్



టాలీవుడ్ హీరో మంచు మనోజ్ భార్య మౌనిక ఇటీవల ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో మంచు ఫ్యామిలీలో సంతోషం మరింత పెరిగింది. అయితే, తాజాగా తమ కూతురికి నామకరణం చేశారు ఈ యంగ్ హీరో. తన గారాలపట్టి అయిన కూతురికి "దేవసేన శోభా"గా నామకరణం చేసినట్లు మంచు మనోజ్ తాజాగా ట్వీట్ చేశాడు. సుబ్రహ్మణ్య స్వామి భార్య పేరైన దేవసేన.. అలాగే తన అత్తగారు శోభా నాగిరెడ్డి పేరులోని శోభా ను కలిపి తన కూతురికి "దేవసేన శోభా" అనే పేరును పెట్టినట్లుగా మంచు మనోజ్ తెలిపాడు. తన కూతురికి అందరి ఆశీస్సులు ఉండాలని, ఆ పరమశివుడు తమపై ఇలాంటి కృపను కొనసాగించాలని మంచు మనోజ్ ఈ సందర్భంగా కోరాడు. ఇక తన ఫ్యామిలీతో కలిసి దిగిన ఫోటోను ట్విట్టర్ వేదికగా అభిమానులతో షేర్ చేసుకున్నాడు.



## వర్షా కాలం.. గరంగరం అల్లం ఛాయ్‌తో ఆరోగ్యం!

సాధారణ టీకి బదులు రోజుకోసారి అల్లం ఛాయ్ తాగితే బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. వర్షాకాలంలో దగ్గు, జలుబు బారిన పడినవారు అల్లం ఛాయ్ తాగితే ఉపశమనం పొందవచ్చు. ఇందులో ఉండే శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్స్ శరీరంలోని హానికరమైన ఫ్రీరాడికల్స్‌తో పోరాడుతాయి. తద్వారా రోగనిరోధక శక్తి బలోపేతం అవుతుంది. అల్లం టీ తరచూ తాగితే జలుబు, దగ్గు, జ్వరం వంటివి దరి చేరవట.

## ఈడీ, సీబీఐ కేసులు
# ఉంటే చేర్చుకోం: సంజయ్

ఇతర పార్టీల నుంచి గెలిచిన నేతలు బీజేపీలోకి రావాలంటే తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అలాగే ఈడీ, సీబీఐ కేసులు ఉన్న నేతలను చేర్చుకునేది లేదన్నారు. ఎంపీ కేకేతో రాజీనామా చేయించిన కాంగ్రెస్ నేతలు.. ఆ పార్టీలో చేరిన ఇతర పార్టీల ఎమ్మెల్యేలతో ఎందుకు రాజీనామా చేయించడం లేదని ప్రశ్నించారు. రాజీనామా చేయిస్తే వచ్చే ఉపఎన్నికల్లో అన్ని సీట్లను బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు.



## ఏలూరులో ఆగిఉన్న
# కంటైనర్‌ను ఢీకొట్టిన కారు..

నలుగురు హైదరాబాద్ వాసులు మృతి

ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జిల్లాలోని ద్వారకా తిరుమల మండలం లక్ష్మీనగర్ వద్ద సోమవారం తెల్లవారుజామున ఆగిఉన్న కంటైనర్‌ను వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి ఢీకొట్టింది. దీంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలుడిని దవాఖానకు తరలించారు. మృతులను భాగ్యశ్రీ, కమలాదేవి, నితిన్ కుమార్‌గా గుర్తించారు. వీరంతా హైదరాబాద్ వాసులని చెప్పారు. హైదరాబాద్ నుంచి రాజవోలు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. డ్రైవర్ నిద్రమత్తు వల్లే ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## టీం ఇండియా ఫ్యూచర్ వీరిదేనా..?

నిన్న జింబాబ్వేతో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ సెంచరీతో చెలరేగిన సంగతి తెలిసిందే. రికార్డుల కోసం చూడకుండా దూకుడుగా ఆడారంటూ శర్మపై ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే ముమ్ముందు భారత ఓపెనర్లుగా అభిషేక్, జైస్వాల్ ఉంటే బాగుంటుందంటూ నెట్టింట అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇద్దరూ దూకుడైన ఆటగాళ్లే కావడంతో కలిసి ఆడితే భారత్ పవర్ ప్లే స్కోరు పరుగులు పెడుతుందని టీం ఇండియా ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు.



## 'నన్ను ఎవరూ అర్థం చేసుకోలే'..
# కాంట్రాక్ట్ రద్దుపై ఇషాన్

భారత ఆశాకిరణంగా పేరొందిన ఇషాన్ కిషన్ బ్లూ జెర్సీ వేసుకొని ఆరు నెలలు దాటింది. దక్షిణాఫ్రికా పర్యటన నుంచి అర్ధాంతరంగా స్వదేశం వచ్చేయడం.. ఆపై 'సెంట్రల్ కాంట్రాక్ట్' కోల్పోవడం.. ఇవన్నీ కిషన్ కెరీర్‌ను ఓ దశలో ప్రమాదంలో పడేశాయి. ఆ సమయంలో.. ఈ యంగ్‌స్టర్ అసలు ఎందుకలా చేశాడు? అని దేశమంతా మాట్లాడుకుంది. కానీ, ఇషాన్ మాట్లాడితే ఒట్టు. టీమిండియా టీ20 వరల్డ్ కప్ ట్రోఫీతో తిరిగి వచ్చాక ఇషాన్ తొలిసారి నోరు విప్పాడు. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఈ వికెట్ కీపర్ సంచలన విషయాలు వెల్లడించాడు.'నాకు ప్రయాణ అలసట అనే సమస్య ఉంది. దాంతో, నేను మానసికంగా ఇబ్బంది పడ్డాను. ఈ క్రమంలోనే కొన్ని రోజులు మానసిక ఒత్తిడికి లోనయ్యా. ఆ సమయంలో ఇక లాభం లేదనుకొని కొన్ని రోజులు క్రికెట్‌కు బ్రేక్ ఇచ్చాను. అయితే.. దుర్భష్టవశాత్తూ నా పరిస్థితిని మా ఇంట్లోవాళ్లు, కొందరు స్నేహితులు మినహా ఎవరూ అర్థం చేసుకోలేదు అని వెల్లడించాడు.

**అతడి ఎంపిక నచ్చక..**

బంగ్లాదేశ్‌పై డబుల్ సెంచరీతో ఇషాన్ ఒక్కసారిగా హీరో అయ్యాడు. వన్డేల్లో, టీ20ల్లో ఓపెనర్‌గా అతడి ప్లేస్ ఖాయం అనుకున్నారంతా. కానీ, దక్షిణాఫ్రికా సిరీస్‌కు బ్యాకప్ వికెట్ కీపర్‌గా జితేశ్ శర్మను ఎంపిక చేయడంలేదని, అందుకనే ఇషాన్ అర్ధాంతరంగా స్వదేశం వచ్చాడనే వార్తలు వినిపించాయి. ఆ తర్వాత కొన్ని రోజులకు యోగా ముద్రలో ఉన్న ఫొటోలతో కనిపించాడు. దాంతో, రంజీల్లో ఆడాల్సిందిగా ఇషాన్‌ను బీసీసీఐ ఆదేశించింది. అయినా మనోడు లెక్క చేయలేదు. చివరకు సెంట్రల్ కాంట్రాక్ట్ రద్దు చేశాక.. కిరణ్ మోరె అకాడమీతో వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేస్తూ కంటపడ్డాడు.